:: "శ్రీమద్రామాయణం – బాలకాండ – సకలసంపత్ప్రదం" ::

:: శ్రీ అన్నమాచార్యుల సంకీర్తన – 08.02.2022 ::

:: గానం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, ఆస్థాన విద్వాంసులు, తి.తి.దే. ::

**01.** పల్లవి :

తిరువీధుల మెరసీ దేవదేవుఁడు । గరిమల మించిన సింగారముల తోడను ॥
తిరువీధుల మెరసీ దేవదేవుఁడు । గరిమల మించిన సింగారముల తోడను ॥

॥ తిరువీధుల ॥

**02.** చరణం :

తిరు దండెల పై నేఁగీ దేవుఁడిదే తొలినాఁడు ।
సిరుల రెండవ నాఁడు శేషుని మీఁద ।
మురిపేన మూఁడోనాఁడు ముత్యాల పందిరి క్రింద ।
పొరి నాలుగో నాఁడు పువ్వుఁ కోవిలలోను ॥

॥ తిరువీధుల ॥

**03.** చరణం :

గక్కన అయిదవ నాఁడు గరుడుని మీఁద ।
ఎక్కెను ఆరవ నాఁడు ఏనుగ మీఁద ।
చొక్కమై ఏడవ నాఁడు సూర్యప్రభ లోనను ।
ఇక్కువఁ తేరును గుఱ్ఱమెనిమిదో నాఁడు ॥

॥ తిరువీధుల ॥

**04.** చరణం :

కనకపుటందలము కదిసి తొమ్మిదో నాఁడు ।
పెనచి పదో నాఁడు పెండ్లి పీఁట ।
ఎనసి శ్రీ వేకంటేశుఁడింతి అలమేల్మంగతో ।
వనితల నడుమను వాహనాల మీఁదను ॥

॥ తిరువీధుల ॥

\- \- \-